భట్రాజుల అభ్యున్నతికి కృషి: మంత్రి కాసు





సభలో మాట్లాడుతున్న మంత్రి కాసు కృష్ణారెడ్డి. పక్కనున్న భట్రాజు సంఘం సభ్యులు

[illegible] భట్రాజుల కులవృత్తి, ఆర్థికంగా వెనుకబడిన [illegible] ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ఎడ్ల కేపనలో భట్రాజుల ఆరాధ్యదైవం శ్రీ కృష్ణదేవరాయల కాలంలో ఆయన ఆస్థాన కవి అష్టదిగ్గజాల్లో ఒకరైన తెనాలి రామలింగడు ఎడ్ల కేపనలో జన్మించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

భట్రాజులకులం ఎంతో విద్వత్తు కలిగినవారని అన్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లాలో పర్యటించి వీలయినన్ని ఎక్కువ సంఖ్యలో భట్రాజులకు సంబంధించిన సమస్యలతో కూడిన మెమోరాండాన్ని అందచేయమని సమర్పించారు. వీరిలో భట్రాజులు పెద్దసంఖ్యలో ఎక్కువగా ఉన్నారు. భట్రాజ కులాన్ని బిసి (డి) నుంచి బిసి (ఎ) కు మార్చాలని, స్థానిక సంస్థలలో సర్పంచ్, మండల పరిషత్ అధ్యక్ష పదవులు, ఎమ్మెల్యే టికెట్లు గవర్నర్ నామినేట్ కోటాలో ఎమ్మెల్సీ పదవి రాష్ట్రంలో ఒక స్థానం కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ చట్టం తరహాలో భట్రాజ కులానికి రక్షణ కల్పించాలని కోరారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతానని మంత్రి తెలిపారు. ట్రస్టు అధ్యక్షులు కె.కోటంరాజు మాట్లాడుతూ ఈ ట్రస్టు 1984లో దింటకుర్తి పుల్లంరాజు ప్రారంభించారని, భట్రాజకులంలోని పేద విద్యార్థులకు సహాయం అందించే ముఖ్యోద్దేశ్యం అని తెలిపారు. ప్రతి సంవత్సరం 40 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యిల చొప్పున ఉపకారవేతనాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం నుండి ఆవేతనాలు రెట్టింపు చేస్తామన్నారు. ఈ సందర్భంగా భట్టరాజు జాతికి ఎనలేని సేవలు అందించిన వారు బుక్కరాజా ముక్కంటిరాజాను మంత్రి చేతులమీదుగా సన్మానించారు. ఆ సందర్భంగా ముక్కంటిరాజాకు స్వర్ణకంకణాన్ని బహూకరించి జ్ఞాపికతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో తంగెళ్ళ శేషంరాజు ఎస్.సతీష్ , కార్యదర్శి ట్రస్టు ట్రెజరర్ పి.జగన్నాథరాజు, కూరపాటి కోటంరాజు, నండూరి అదినారాయణరాజు, రాష్ట్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి సమిదేశి ముత్యాలరాజు, జయప్రకాశ్‌రాజు, రాళ్ళబండి బ్రహ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

తేది 27.10.08